RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | మంగళవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 124 | ఏప్రిల్ 8, 2025 | వెల : రూ.3-00




అందమైన పెయింటింగ్‌లా ప్రేమపాట

4లో..




## నేషనల్ హైవే నిర్బంధం

### చెత్త వాహనాలను అడ్డుకున్న మడికొండ ప్రజలు

**వేద న్యూస్, మడికొండ :**

మడికొండ డంపింగ్ యార్డ్ నిర్మూలన కమిటీ ఆధ్వర్యంలో మడికొండ చౌరస్తాలో 66 డివిజన్ల నుంచి వస్తున్న చెత్త వాహనాలను స్థానిక కార్పొరేటర్ ఆవాల రాధిక రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మడికొండ ప్రజలందరూ నేషనల్ హైవేపై రాస్తారోకో నిర్వహించి వాహనాలను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న మడికొండ పోలీసులు రాస్తారోకో చేస్తున్న ప్రజలను చదరగొట్టి, పలువురిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇది ప్రజా ఉద్యమం ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మడికొండ, రాంపూర్ గ్రామాల మధ్యలో ఉన్నటువంటి డంపింగ్ యార్డును తక్షణమే ఎత్తివేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని, అక్రమ అరెస్టులతో ఈ ఉద్యమాన్ని ఆపలేరని తదుపరి కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో త్వరలో ప్రకటిస్తామని స్థానిక కార్పొరేటర్ ఆవాల రాధిక రెడ్డి తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్, పల్లపు యాదగిరి, పల్లపు నర్సింగరావు, బుర్ర రాజకుమార్, తండా శంకర్, కట్ట వెంకటరామ్ నరసయ్య, ఆవాల నరోత్తం రెడ్డి, బరిగల కృష్ణ, పల్లపు రాజ్ కుమార్, బత్తిరి కిరణ్, భోగి మహేందర్, భోగి దేవేందర్, గడ్డం అశోక్, ఆరూరి తిరుపతి, మాచర్ల శ్రీధర్, గడ్డం శ్రీనివాస్, వెన్నమల్ల రమేష్, పొన్నం శివ, అబ్బ సాయిలు, మద్దెల రవికుమార్, నార్లగిరి కుమార్, బైరి ప్రణయ్, నార్లగిరి సతీష్, యాదగిరి, రాసమల్ల వెంకటస్వామి, పరావస్తు రఘుబాబు, పరావస్తు అరుణ్, గుండాల కళ్యాణ్, చట్ల అజయ్, ధారంగ రాజేష్, బారిగెల పినోకర్ బాబు, భోగి అఖిల్, వస్కుల రమేష్, ఆరూరి వెంకటేశ్వర్లు, ఆరూరి రాజు, బేతి రఘు, వంగపల్లి శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, మేధర్ కుమార్, శివరం రాజేంద్రప్రసాద్, నమిల్ల ప్రభాకర్, బుర్ర బిన్నీ, బుర్ర రాజేష్, బుర్ర టింకు, తండ రఘు, బోగి శ్రీనివాస్, కోల నరేష్, నార్లగిరి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

- జిల్లా మత్స్య సహకార సొసైటీలో అవకతవకలు
- ప్రభుత్వ నిబంధనలకు తూట్లు
- కాసుల కక్కుర్తితో అనర్హులకు సొసైటీ సభ్యత్వాలు
- భూ విస్తీర్ణం లేకున్నా ఎక్కువగా ఉన్నట్లు తీర్మానాలు
- ప్రభుత్వ పథకాలకు సైతం అనర్హులకు సిఫారసు
- ఇష్టారాజ్యంగా మత్స్య శాఖ ఆఫీసర్ల తీరు



## మత్స్య శాఖకు మచ్చ!

**వేద న్యూస్, ఫోకస్ టీమ్/హనుమకొండ:**

ముదిరాజ్ కులస్తుల అభివృద్ధి కోసం మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలోని సభ్యులకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అందిస్తూ.. వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తున్నాయి. కాగా, ఈ మేరకు పనిచేయాల్సిన మత్స్యశాఖ అధికారుల్లో కొందరి తీరు వల్ల ఆ శాఖకు మచ్చ ఏర్పడుతోంది. హనుమకొండ జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో కొందరు అధికారుల చేతి వాటంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆశయాన్ని నీరు గారుస్తున్నారనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. మత్స్య సహకార సంఘంలో నూతన సభ్యత్వం పొందాలంటే గ్రామంలో కెనాల్ నుంచి నీరు నిండే చెరువు అయితే ఎకరానికి ఒక సభ్యుడు, వర్షాధా ర చెరువు అయితే రెండు ఎకరాలకు ఒకరు చొప్పున సభ్యులుగా చేర్చుకుంటారు. ఇవి నిబంధ నలు.. వీటితో పాటు సభ్యునిగా చేరే వ్యక్తికి వల వేయవ స్తుందా...? చేపలు పట్టే విధానం సరిగ్గానే ఉందా...? చెరువులోకి దిగడం వస్తుందా లాంటి వాటిని ప్రాక్టికల్‌గా సంబంధిత మత్స్య శాఖ అధికారులు చూసి, టెస్టులో పాస్ అయిన వారిని, సొసైటీలు ప్రతిపాదించిన తీర్మానాన్ని రాష్ట్ర మత్స్య శాఖకు పంపి ఫైనల్ చేయాల్సి ఉంటుం ది. కానీ ఈ



రూల్స్ ఏవి కూడా పెద్దగా ఫాలో అవుతున్నట్టుగా లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

### మామూళ్ల మత్తులో ఆఫీసర్లు..!?

గ్రామంలోని చెరువులు, కుంటల విస్తీర్ణం, సభ్యత్వ ప్రతిపాదన సొసైటీలదే కావడంతో నూతన సభ్యులకు సరిపడా విస్తీర్ణం లేకున్నా, సొసైటీ బుక్‌లో ఎక్కువగా విస్తీర్ణం ఉన్నట్లు తప్పుడు తీర్మానాలు చేసి జిల్లా మత్స్యశాఖ అధికారులకు పంపినప్పటికీ.. సంబంధిత అధికారులు ఎటువంటి విచారణలు చేయకుండా మామూళ్ల మత్తులో అనర్హులకు సభ్యత్వాలు ఇస్తున్నారనే ఆరోపణలు బహిర్గతం గా వ్యక్తం అవుతున్నాయి. నూతన సభ్యత్వానికి రూ.51 చెల్లించాల్సి ఉండగా.. కొందరు వ్యక్తులు ఇదే అదునుగా భావించి సభ్యత్వాలు ఇప్పిస్తామని ఆశ చూపిస్తూ , సభ్యత్వం కోరే వ్యక్తుల నుంచి భారీగా రూ. వేలల్లో డబ్బులు వసూలు చేస్తున్నట్లు సంబంధిత అధికారులకు తెలిపినప్పటికి చూసి చూడనట్లు వ్యవహరిస్తూ.. దళారుల నుండి మామూళ్లు తీసుకుంటూ ప్రభుత్వ పథకాలకు సైతం అనర్హులకు ఎంపిక చేయడంపై పెద్ద ఎత్తున విమర్శలున్నాయి.

### తెలిసినా పట్టించుకోకుండా..

అనర్హులకు సభ్యత్వాలు ఇవ్వకూడదని దళారులు గ్రామాల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని సంబంధిత అధికారులకు తెలిపినప్పటికి వారు మౌనంగా ఉండటం పట్ల ఆంతర్యం ఏమిటనే ప్రశ్నలు మత్స్యకారుల నుంచి వినిపిస్తున్నాయి. మత్స్యకారుల జీవనోపాధికి చెరువులు, కుంటలలో చేప పిల్లల పెంపకతో జీవనం కొనసాగిస్తారు.కానీ వాటి పర్యవేక్షణ బాధ్యత మత్స్యశాఖ అధికారులదే కానీ సొసైటీ లలో అవినీతి జరిగిన, వాటిపై మత్స్యకారుల నుండి ఫిర్యాదు లు వచ్చిన సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోరని.. కాసులకు కక్కుర్తి పడి తప్పులను సమర్థిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ స్పందించి మత్స్య శాఖలో జరిగిన అవినీతి పై విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.




## యాసంగి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

**వేద న్యూస్, వరంగల్ జిల్లా:**

యాసంగి ధాన్యం కొనుగోలు కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సహకార శాఖ, ఐకెపి, రెవెన్యూ, వ్యవసాయ శాఖ, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2024 -25 సంవత్సరానికి జిల్లాలో సుమారు 182 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లక్ష 90 వేల మెట్రిక్ టన్నుల సన్నరకం, 30 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం.. మొత్తం 2 లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 107 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సహకార శాఖ ఆధ్వర్యంలో, ఐకేపీ ఆధ్వర్యంలో 60 కొనుగోలు కేంద్రాలు, 2 మెప్మా కొనుగోలు కేంద్రాలు, ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో 13 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తు న్నట్లు తెలిపారు. యాసంగిలో జిల్లాలో పండిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ కౌసల్య దేవి, డీసీఎస్ఓ కిష్టయ్య,, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ సంధ్యారాణి, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మారెటింగ్ అధికారి సురేఖ, జిల్లా సహకార అధికారి నీరజ, మెప్మా డి ఎం సి రేణుక తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాతలే ప్రాణదాతలు

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని,తద్వారా ప్రాణదాతలు కావాలని మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు ప్రజలకు పిలుపునిచ్చారు.ముఖ్యంగా యువత అపోహలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ జన్మదినం సందర్భంగా సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద జనయేత్రి జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరతను అధిగమించేందుకు మేము సైతం ఇలాంటి కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎనీమియా, తలసేమియా, సికిల్‌సెల్ వంటి సమస్యలు ఉన్నాయని,వీటితో పాటు అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించేందుకు సరిపడా నిల్వలు లేవని అన్నారు. రక్త కొరత తీరాలంటే అపోహాలు విడ నాడి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపుని చ్చారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 40 మంది రక్తదానం చేయడం అభినందనీయమని,ఈరక్త నిలువల్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం ఎంతో ప్రశంసనీయమని అన్నారు.

ఈ రక్తదాన కార్యక్రమంలో పురుషులతో పాటు మహిళలు పాల్గొనడం ఆనందంగా ఉందని,ఇదే స్ఫూర్తితో ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చని తెలిపారు. అనంతరం రక్తదాతలకు ప్రసంశా పత్రాలు అందజేశారు.ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునీర్ అహ్మద్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఫౌండేషన్ కార్యాలయానికి చేరుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్,రూరల్ ఎస్సై లక్ష్మయ్య, నాగార్జున డిగ్రీ పీజీ కళాశాలల అధినేత ఆనుముల మధుసూదన్ రెడ్డి,జనయేత్రి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు అహ్మద్,డాక్టర్ బాలాజీ,నల్గొండ జిల్లాప్రధాన కార్యదర్శి తాజ్ బాబా,టీజీరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ ఖాన్,నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి,రాష్ట్ర స్టీరింగ్ కమిటీ మెంబర్ దయాకర్ రెడ్డి,సామాజిక కార్యకర్తకొత్తపల్లి సైదులు,స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, జనయేత్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి

## పట్టాభిషేకం

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్‌లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో శ్రీసీతా రామ చంద్ర స్వామి వారి నవరాత్రి ఉత్సవములు పురస్కరించుకొని సోమవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవాన్ని మందిర అర్చకులు ధరూరి సింగరాచార్యులు, ధరూరీ రాఘవచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తులకు అభిషేకా లు నిర్వహించి, భక్తులు సమర్పించిన పట్టు వస్త్ర ములు అలంకరింపజేసి శాస్త్రోక్తంగా ఈ పట్టాబి ,షేక మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, సురేఖ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. మందిర అధ్యక్షులు రాచ ర్ల వెంకటేశ్వరరావు, ప్రేమలత ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, హైమావతి, కోశాధికారి సోమ అశోక్, శోభ దంపతులు, కమిటీ సభ్యులు కర్నాటి రవి, కుక్కుడపు శ్రీనివాసు,సోమ సుమన్,షీలా శంకర్, మహిళలు పాల్గొన్నారు.

## శరవేగంగా శ్రీ తిరుపతమ్మ దేవాలయం నిర్మాణం

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామంలో శ్రీ రామలింగేశ్వర దేవాలయం మాజీ చైర్మన్ లక్ష్మీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శ్రీ తిరుపతమ్మ దేవాలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సోమవారం ఉదయం ఆమనగల్లు పురోహితులు నారాయణ సూరిశర్మ శ్రీరామలింగేశ్వర దేవాలయం మాజీ చైర్మన్ దంపతులు లక్ష్మీ వెంకటేశ్వర్లకు

మిగతా 4వ పేజీలో..



వేద న్యూస్



## మహిళా హత్య కేసులో పురోగతి సాధించిన పోలీసులు

వికారాబాద్ : వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలో గుర్తు తెలియని మహిళా శవం లభ్యమైన విషయం అందరికీ తెలిసిందే.కాగా ఆ మహిళ ఒంటిపై కాల్చిన గాయాలు ఉండడం అత్యాచారం చేసి హత్య చేసి పడేసిపోయి ఉంటారని గ్రామస్తుల అనుమానంతో అ మహిళా ఎవరు అనేది తెలియలేకపోయింది దీంతో పోలీసులు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తాండూర్ డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని బాగా పరిశీలించిన తర్వాత మృతదేహం పై యశోద అనే పేరు ఉండడంతో దానిని ఆసరాగా చేసుకొని పోలీస్ సిబ్బంది మహిళా గుర్తింపు కోసం రెండు రోజులపాటు మహిళా ఎవరు అనేది సోషల్ మీడియా లో విస్తృత ప్రచారం చేశారు. దీంతో ఆ మహిళ వికారాబాద్ జిల్లా బొమ్మిరాస్పేట్ మండల్ చౌదర్పల్లి గ్రామానికి చెందిన యశోద గా గుర్తించారు. యశోద పెద్ద కుమారుడు ఈ విషయాన్ని నిర్ధారించినట్టు పోలీసులు తెలిపారు. యశోదకు గత 14 సంవత్సరాల క్రితం భర్త చనిపోయాడు ఇద్దరు కొడుకులు ఉన్నారు. అయితే ఆ ఇద్దరులో ఒక కొడుకు ఇంటి వద్ద కూలీ పని చేస్తుంటాడు యశోద మాత్రం కూలి పని కోసం పరిగి నిత్యం వెళుతుండేది ఈ క్రమంలో ఆమె గత రంజాన్ ముందు రోజు కూలి పని కోసం వెళ్లిందని కొడుకు పేర్కొన్నట్లుగా పోలీసులు తెలిపారు దీనిపై పూర్తి దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలుస్తుంది

## పట్టా వున్నా హైడ్రా కూల్చివేతలు

కుత్బుల్లాపూర్ : పట్టా కలిగిన మా భూములలో కనీస సమాచారం లేకుండా ఉదయం 7గంటల ప్రాంతంలో వచ్చి ప్రహరి గోడను కూల్చివేతలు చేపట్టారు హైడ్రా అధికారులంటూ మండిపడుతున్నారు సూరారం గ్రామానికి చెందిన కొందరు స్థానికులు. సర్వే నం.16/28 లోని ప్రైవేట్ భూమిని,ప్రభుత్వ భూమి అంటూ 2009లో నిర్మించిన ప్రహరీ గోడను కూల్చి వేశారు రెవెన్యూ అధికారులు అంటూ ఆరోపించారు. వారాల రాజేశ్వర్ రావ్ అనే పేరుపై ఉన్న భూమిని... ప్రభుత్వ భూమి గా చూపిస్తూ అందులో నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేశారనీ,కనీస సమాచారం లేకుండా మా ప్రహరీ ఎందుకు కూలుస్తున్నారని అడిగితే పోలీస్ స్టేషన్ కు తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస అవగాహన లేకుండా హైడ్రా,రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేయడం ఏంటని ప్రశ్నించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని,న్యాయస్థానం కు వెళ్తామన్నారు సదరు భూమి యజమానులు.

### నంబర్ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే

## కఠిన చర్యలు తప్పవు..

### - పరిగి సీఐ శ్రీనివాస్ రెడ్డి

పరిగి : నంబరు ప్లేట్లు లేకుండా, నంబర్ ప్లేట్స్ వంచినా, అడ్డుగా స్టిక్కర్స్ వేసి వాహనదారులు తమ వాహనాలు నడిపితే సీజ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వికారాబాద్ జిల్లా పరిగి సీఐ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. పరిగి పట్టణంలోని బస్టాండ్ దగ్గర వికారాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాను సారం వాహనాల తనిఖీ చేపట్టారు. నంబరు ప్లేట్లు లేని పలు వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు తమ వాహనాలకు ముందు, వెనక తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలన్నారు. నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపడం, స్టిక్కర్స్ వేయడం, వంచడం, ట్రిపుల్ రైడింగ్, సౌండ్ పొల్యూషన్ వంటివి చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి వాహనాలను గుర్తించి సీజ్ చేస్తామన్నారు. పలు వాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలించడం జరుగుతుందని హెచ్చరించారు.

## మోడీతో యూనస్ భేటీ

న్యూఢిల్లీ : భారతదేశం, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ థాయిలాండ్‌లో బంగ్లాదేశ్ ముఖ్య సలహాదారు ముహమ్మద్ యూనస్‌తో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. గత ఏడాది ఆగస్టులో షేక్ హసీనా పాలన ముగిసిన తర్వాత బంగ్లాదేశ్ ప్రతినిధితో ప్రధాని మోడీ సమావేశం కావడం ఇదే మొదటిసారి. ఃఎఓూఇఅ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా యూనస్‌తో ప్రధాని మోడీ సమావేశం అయ్యారు. 2015లో 102వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లో నోబెల్ గ్రహీతకు ప్రధానమంత్రి బంగారు పతకాన్ని ప్రదానం చేస్తున్న ఫోటోను యూనస్ మోడీకి బహుకరించారు.కాగా చైనా–బంగ్లాల మధ్య మిత్రుత్వం పెరుగుతున్న నేపథ్యంలో భారత్–బంగ్లా మధ్య చర్చలు జరగడం గమనార్హం. వాస్తవానికి మోడీతో భేటీ కోసం యూనస్ తరఫున బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ భారత్‌ను అభ్యర్థించింది. తాము భారత ప్రధానితో సమావేశం కోసం ఎదురుచూస్తున్నామని చెప్పడంతో ప్రధాని మోడీ సానుకూలంగా స్పందించి భేటీకి ఒప్పుకున్నారు. షేక్ హసీనా దేశం వీడిన నాటినుంచి భారత్–బంగ్లా సంబంధాల్లో కొంత ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు ఆ దేశంలోని మైనార్టీల రక్షణపై భారత్ పలుమార్లు ఆందోళన వ్యక్తం చేసింది.దీనికితోడు ఇటీవల మహమ్మద్ యూనస్ భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం కూడా భారత్–బంగ్లా మధ్య దూరం పెంచింది. ఈ వ్యాఖ్యలను మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఖండించారు. ఈశాన్య రాష్ట్రాలకు రోడ్లు, రైళ్లు, జలమార్గాలు, గ్రిడ్‌లు, పైప్‌లైన్లు ఉన్నాయన్నారు. బిమ్‌స్టెక్ దేశాలకు ఇది కీలకమైన కనెక్టివిటీ హబ్‌గా అభివర్ణించారు.

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల వెంటనే అమలు చేసి ఉద్యమ కారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక చైర్మెన్ బద్రి డిమాండ్ చేశారు. ఈ నెల 16న సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించే తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సమ్మేళనం కు సంబంధించిన పోస్టర్ ను ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద విడుదల చేసారు.ఈ సందర్భంగా విద్యార్థి ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులతో పాటు ఉపాధి హామీ కల్పించాలన్నారు. 250 గజాల స్థలాన్ని ఉద్యమకారులను ఇస్తామని చెప్పిన హామీని వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ హరగోపాల్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తో పాటు పలువురు ఉద్యమకారులు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థి ఉద్యమకారులు ఈ సమావేశంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నలభై ఏళ్లగా ఆ ఇంట్లో సీతారాముల కళ్యాణం

హైదరాబాద్ : ఈ ఇంటి పేరు ధర్మనిలయం, ఆ ఇంట్లో ఓ పెద్దావిడ.. ఆమె పేరు అనుసూయమ్మ సదా రాముణ్ణి ధ్యానించే అనుసూయమ్మ, గత 40 సంవత్సరాలుగా సైదాబాద్ ఏపీఏయూ కాలనీలోని ధర్మనిలయంలో మరమరాలు... వేరుసెనగలతో తీర్చిదిద్దిన పందిరిలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం కనుల పండువగా నిర్వహిస్తున్నారు. ఇక్కడ శ్రీ రామనవమి ఉత్సవాలు ఉగాది రోజున ప్రారంభమై నవమి రోజు కళ్యాణంతో ముగుస్తాయి, అంతేగాకుండా రామాయణ ఇతిహాసం తెలియజేసే విధంగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, ఈ ఉత్సవాలలో నిత్య అన్నదానంలో వేలాదిమంది భక్తులు పాల్గొంటున్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం దగ్గర్లో ఉండే ఊరి నుంచి వచ్చిన సూర్యనారాయణ రాజు కుటుంబం తమ ఇంట్లోనే ధర్మనిలయం పేరిట రామాలయాన్ని ఏర్పాటు చేశారు. 40 ఏళ్లుగా ఈ నిలయంలో మరమరాలతో పం దిరి వేసి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నారు. పదేళ్ల క్రితం సూర్యనారాయణ రాజు శివైక్యం చేయగా ఆయన సతీమణి కుటుంబసభ్యులతో కలిసి ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఒక్కడ జరిగే ఉత్సవాలకు నగరంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు. ఉత్సవాలలో రామకోటి జపం, విష్ణుసహస్ర నామాలు, నగర సంకీర్తన, భజనలు, హోమాలు, నిత్యాన్నదానం కొనసాగిసారు.

# రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు



జయశంకర్ భూపాలపల్లి : మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరణపై ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పరిశ్రమలు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును ఓబీఎంఎంఎస్ పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. దరఖాస్తులు ఉచితంగా ఇవ్వాలని, విక్రయించొద్దని లబ్ధిదారులకు దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని సూచించారు. ఎవరైనా దరఖాస్తులకు డబ్బులు తీసుకుంటే పోలీసు కేసు నమోదుతో పాటు శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తు దారులు దళారులను నమ్మొద్దని ఏదేని సలహాలు, సూచనలు కొరకు ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాలను సంప్రదిం చాలని ఆయన తెలిపారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు, ఆర్థిక సహాయం అందించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరించడానికి ఈ నెల 14వ తేది వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ పథకం సమాచారం వివరాలు లబ్ధిదారులకు తెలిసేలా అన్ని ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హెల్ప్ డెస్క్ లు ద్వారా దరఖాస్తు చేయుటపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. దరఖాస్తు చేసేందుకు వచ్చే ప్రజల పట్ల సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలని ఏదేని ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటి వరకు ఈ పథకానికి 4,479 దరఖాస్తులు వచ్చాయని, ప్రజలకు తెలిసేలా గ్రామ, గ్రామాన విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. దరఖాస్తుకు జాతపరచాల్సిన ధృవీకరణ పత్రాల సమాచారంపై ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏ పథకానికి ఎలాంటి ఆధార పత్రాలు అవసరమో వివరంగా తెలియు చేయాలని సూచించారు. పథకానికి అవసరమైన పత్రాలు జాప్యం చేయకుండా ఆయా శాఖల అధికారులు తక్షణమే జారీ చేయాలని, జాప్యం చేయొద్దని సూచించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. పథక సమాచారం ఇవ్వాలని, అవసరమైన దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మండల, మున్సిపల్ స్థాయిలో విచారణ టీములు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ నరేష్, ఎస్సి, బిసి మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు సునీత, శైలజ, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల జిల్లాల్లో క్షుద్ర పూజల కలకలం

కరీంనగర్ : తమ కోర్కెలు తీరేందుకు కొందరు మంత్రగాళ్లను ఆశ్రయిస్తారు. ఫలానా క్షుద్రపూజలు చేస్తే మీ డ్రీమ్ నిజం అవుతాయని చెబుతారు. దీనికి అర్ధరాత్రి వేళ శ్మశానం ప్రాంతాన్ని ఎంచుకుంటారు. లేదంటే ఊరి చివర ప్రాంతాన్ని ఎంచుకుంటారు. కాకపోతే ఇక్కడంతా వెరైటీగా చేస్తున్న క్రమంలో కొందరు వ్యక్తులు పసిగట్టారు. చివరకు ఆ ప్రయత్నం బెడిసి కొట్టింది.

స్కూల్ నేపథ్యం.. సిరిసిల్ల పట్టణంలోని నడిబొడ్డున కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉంది. ఫేమస్ అయిన పాఠశాల కూడా. అక్కడ చదివేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విద్యార్థులు వస్తుంటారు. ఉపాధ్యాయులు, టీచింగ్, ఫలితాల గమనించిన విద్యార్థులు అక్కడ చేరేందుకు ఇష్టపడతారు కూడా.కుసుమ రామయ్య జిల్లా పరిషత్ పాఠశాలలో క్షుద్ర పూజ తీవ్ర కలకలం రేపింది. ఇలాంటి పూజలు అర్ధరాత్రి వేళ, ఊరికి చివరలో చేస్తుంటారు కొందరు మంత్రగాళ్లు. కానీ ఇక్కడ మాత్రం తెల్లవారుజామున నాలుగైదు గంటల సమయంలో ఆ తరహా పూజలు చేయడం అనుమానం మొదలైంది. అటువైపుగా వెళ్తున్న కొందరు ఈ తతంగాన్ని చూసి స్థానికులకు చెప్పడంతో అలర్ట్ అయ్యారు.ఇక పాఠశాల విషయానికి వద్దాం. పాఠశాల టైమింగ్స్ పూర్తికాగానే గేట్లకు తాళం వేస్తారు. కాకపోతే క్షుద్రపూజల కోసం ఉదయం ఐదు గంటల సమయంలో పాఠశాల గేటు తెరిచారు. స్కూల్ గేటు ఓపెన్ చేయడం వెనుక రికార్డు అసిస్టెంట్ వెంకటేశం ప్రమేయం ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం బయటపడగానే అక్కడి నుంచి వెంకటేశం పరారయ్యాడుపాఠశాలలో ఇలాంటి ఘటన జరగడం స్థానికంగా చర్చ మొదలైపోయింది. వేకువ జామున పాఠశాల ఆవరణలో మేక పిల్లను బలి ఎందుకు ఇవ్వబోయారు? పూజల కోసమే పాఠశాల గేట్లు ఓపెన్ చేశారా? దీని వెనుక ఎవరి ప్రమేయం ఉంది? ఈ పూజలు ఎవరి కోసం, ఎందుకు? పాఠశాల పిల్లలను టార్గెట్ చేశారా? అన్న ప్రశ్నలు రైజ్ అవుతున్నాయి.బలి పూజపై రికార్డు అసిస్టెంట్ వెంకటేశం ముఖం చాటేశాడు. పాఠశాల వాస్తు సరిగా లేదంటూ కుంటు సాకులు చెప్పడం మొదలుపెట్టారు. అందుకే ఈ తరహా పూజలు చేస్తున్నామని మీడియా ప్రశ్నలకు డొంక తిరుగు సమాధానం ఇస్తున్నాడు. పాఠశాల కోసం అయితే స్టాఫ్ అంతా ఉండాలి కానీ, ఒక్కరు లేదా ఇద్దరు రావడమేంటన్నది కొందరు ప్రశ్న.

విచారణ మొదలైంది.. వ్యవహారంపై స్థానికులు జిల్లా విద్యాధికారికి సమాచారం ఇచ్చారు. ఆయన ఆదేశాలతో మండల విద్యాధికారి రఘుపతి అక్కడికి చేరుకుని విచారణ మొదలుపెట్టారు. పాఠశాల ప్రారంభమైన తర్వాత దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామని అన్నారు. దీనికి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలలో మూఢ నమ్మకాల పేరిట ఇలాంటి పూజలు నిర్వహించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నైతిక విలువలకు బదులుగా మూఢనమ్మకాలు ప్రోత్సహించడమేంటన్నది కొందరి ప్రశ్న. ఈ వ్యవహారంపై ఇంకెంత మంది పేర్లు వెలుగులోకి వస్తాయో చూడాలి.

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి : ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం ఆయన మీడియాకు ఇచ్చిన ప్రకటనలో మంథని మండలం దుబ్బ పల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 173 లో ఉన్న 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 3న ఆవునూరు భాను చందర్ ప్రభుత్వ భూమిలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో 4 ఎకరాల స్థలంలో చెట్లను కొట్టివేసి చదును చేసి పొలం గట్టు వేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ ఫిర్యాదు పై పోలీసులు సంబంధిత భాను చందర్ పై బిఎన్ఎస్ సెక్షన్ 324(4), 329(3) ఢ సెక్షన్ 3 ఆఫ్ పిడిపిపి యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరిగిందని, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి చేయాలని చూస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ పేర్కొన్నారు.

## గ్రూప్ 1 టాపర్ కన్నం హరిని అభినందించిన ఉపాధ్యాయులు

కరీంనగర్ : గ్రూప్ వన్ ఫలితాలలో 55వ ర్యాంకు వరకు సాధించి డిప్యూటీ కలెక్టర్ గా సెలెక్ట్ అయిన కరీంనగర్ పట్టణం 17వ డివిజన్ విద్యానగర్ కు చెందిన ఉపాధ్యాయులుకన్నం రమేష్, జ్యోతి దంపతుల కూతురు కన్నం హరిని విద్యానగర్ కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు , పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు మానువాడ శంకర్, పి ఆర్ టి యు కరీంనగర్ పట్టణ అధ్యక్షులు దొమ్మాట కరుణాకర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు బొంగోని పరుశరాములు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిణి డిప్యూటీ కలెక్టర్ గా సెలెక్ట్ కావడం సంతోషంగా ఉందన్నారు.

# మెడికల్ విద్యార్థులకు ఊరట

హైదరాబాద్ : తెలంగాణలో పీజీ మెడికల్ కోర్సులకు 2023–25 కాలానికి సంబంధించి పెంచిన ఫీజుల్లో వ్యత్యాసం మొత్తాన్ని చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేయొద్దని పీజీ మెడికల్ కాలేజీలకు హైకోర్టు ఆదేశించింది. కోర్టు అనుమతించిన మేరకే ఫీజులు వసూలు చేయాలని, అదనపు చెల్లించాలని పిటిషనర్లపై ఒత్తిడి తీసుకురావద్దని హైకోర్టు ఏప్రిల్ 3న మెడికల్ కాలేజీలను ఆదేశించింది. ఈ మేరకు తాతాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ యారా రేణుకతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీచేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే దాకా విద్యార్థులను తరగతులకు అనుమతించాలని తేల్చిచెప్పింది.2023– 2026 బ్లాక్ పీరియడ్ సంబంధించి పీజీ మెడికల్, డెంటల్ కోర్సుల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్లకు ట్యూషన్ ఫీజును ఏడాదికి రూ.5.8 లక్షల నుంచి రూ.24 లక్షలకు, కన్వీనర్ కోటా ఫీజును రూ.3.2 లక్షల నుంచి రూ. 7.75 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం జీవోలు జారీచేసింది. దీన్ని సవాల్ చేస్తూ డాక్టర్ అద్వైత శంకర్ సహా 124మంది మెడికల్ పీజీ విద్యార్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లను సింగిల్ జడ్జి ధర్మాసనం కొట్టేసింది. దీంతో పిటిషనర్లందరూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో రిట్ అప్పీళ్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ యారా రేణుకల ధర్మాసనం విచారణ చేపట్టింది. 2020–23లో కూడా ఫీజుల పెంపునకు ఉత్తర్వులివ్వగా 50 నుంచి 60 శాతం వసూలు చేయాలని కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని పిటిషనర్లు పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఫీజు వసూలు చేసుకోవాలని, మిగిలిన ఫీజు చెల్లించాలంటూ ఒత్తిడి చేయరాదని, వారిని తరగతులకు అనుమతించాలని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 10 రోజులకు వాయిదా వేసింది.

స్థానికత నిబంధనలను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను న్యాయస్థానం రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఎంబీబీఎస్‌లో స్థానిక కోటా కింద రాష్ట్రంలో ప్రవేశాలు పొందిన వారే.. పీజీలోనూ స్థానిక కోటా రిజర్వేషన్లకు అర్హులు అని కోర్టు గతేడాది డిసెంబరులో స్పష్టంచేసింది. ఇతర రాష్ట్రాలకు చెందినవారు తెలంగాణలో ఎంబీబీఎస్ చదివినంత మాత్రాన పీజీలో స్థానిక కోటా వర్తించదంటూ తెచ్చిన జీవో 148, 149లను హైకోర్టు కొట్టివేసింది. తెలంగాణలో ఎంబీబీఎస్, బీహెచ్ఎంఎస్/బీఏఎంఎస్ చేసినవారికి ఇకపై పీజీలో స్థానిక కోటా పరిధిలోనే ప్రవేశాలు కల్పించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొంది. అదేవిధంగా తెలంగాణలో స్థానికులై ఉండి.. రాష్ట్రం వెలుపల ఎంబీబీఎస్ చదివిలన, ఇన్ సర్వీసు(తెలంగాణలో సివిల్ సర్జన్లుగా చేస్తున్న) అభ్యర్థులకు సైతం రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ప్రవేశాలు కల్పించాల్సి ఉంటుందని అప్పట్లో కోర్టు తెలిపింది. స్థానికత ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలన్న విధానం పూర్తిగా తొలగించాల్సింది కాదు. పీజీ కోర్సుల్లో స్థానికత ఆధారంగా ప్రవేశాలు కల్పించే వెసులుబాటు ఉంది. అయితే ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు.. నాన్–లోకల్ కేటగిరీలో రాష్ట్రంలో ఎంబీబీఎస్‌లో చేరినవారు స్థానిక కోటా కింద పీజీలో ప్రవేశాలకు అర్హులు కాదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 6 నుంచి ఇంటర్ వరకు రాష్ట్రంలో చదివినవారికే స్థానిక కోటా కింద ఎంబీబీఎస్‌లో ప్రవేశాలు లభిస్తాయి. వారికే పీజీ ప్రవేశాల్లో స్థానిక కోటా కింద అర్హత లభిస్తుందన్న వాదన చట్టవిరుద్ధం. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నాలుగేళ్లు స్థానికంగా చదువుకున్నట్లయితే స్థానిక అభ్యర్థిగా పరిగణించాలి. ప్రభుత్వ జీవోలు రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధం. రాష్ట్ర విద్యాసంస్థల నియంత్రణ చట్టంలోని సెక్షన్ 3(2)కు సైతం విరుద్ధం. 2021 చట్టంలోని నిబంధన 8 ఇన్ సర్వీసు అభ్యర్థులకు పూర్తిస్థాయి నిషేధం కల్పించలేదు. ఇందులో నిబంధన 1, 6, 8ల మధ్య తేడాలేదు. ఒకసారి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమయ్యాక నిబంధనలను సవరించడం సరికాదు. ఈ కారణాలతో జీవో 148, 149లను కొట్టివేస్తున్నామని తీర్పులో ధర్మాసనం పేర్కొంది.



## సి.హెచ్.పి, బేస్ వర్క్ షాప్ ఉద్యోగులను అభినందించిన ఆర్.జి-3 జి.యం

కమాన్ పూర్ : నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టి కృషితోనే సాధించామని రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం–3 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన సందర్భంగా శుక్రవారం ఓ.సి.పి–1 ఉపరితల గనిలోని సి.హెచ్.పి, బేస్ వర్క్ షాప్ లలో ఏర్పాటు చేసిన అభినందన సభకు రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం రామగుండం–3 ఏరియాకు నిర్దేశించిన 62.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 104 శాతంతో 65.11 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడమే కాకుండా, 77.53 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసినందుకు, అలాగే ఒకే రోజు సుమారు 31 వేల టన్నుల బొగ్గును రవాణాచేసి రికార్డు సృష్టించినందుకు గాను సి.హెచ్.పి. అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా బొగ్గు రవాణా చేయడంలో సి.హెచ్.పి, ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని అన్నారు.

తదుపరి బేస్ వర్క్ షాప్ లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో మాట్లాడుతూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో భాగంగా ఎప్పటికప్పుడూ భారీ యంత్రాలను మరమ్మతులు చేసి, అందుబాటులో ఉంచేందుకు కృషి చేసిన బేస్ వర్క్ షాప్ ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. బొగ్గు ఉత్పత్తి చేయడంలో భారీ యంత్రాల వినియోగం, వాటిని మరమ్మతులు చేసి, అందుబాటులో ఉంచడం చాలా ముఖ్యమని అన్నారు. ఇందుకు కృషి చేసిన కాంట్రాక్టర్లకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగులందరూ భవిష్యత్తులో ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సమిష్టి కృషితో, భద్రతతో సాధిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, అలాగే 2025–26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, డిజియం కాశీ విశ్వేశ్వర రావు, అధికారులు జి.వి.సత్య నారాయణ, నజీర్ అహ్మద్, పిట్ సెక్రటరీలు జి.శ్రీనివాస్, కిషన్ నాయక్, పూర్ణాకర్, జె.దామోదర్ రావు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను

## విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి : బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో నిర్వహించనున్న రజతోత్సవ వేడుకలపై భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్ని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సమావేశం లో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...ఏప్రిల్ 27వ తేదీన నిర్వహించే రజతోత్సవ వేడుకలకు భూపాలపల్లి నియోజకవర్గం నుండి దాదాపు 20 నుండి 30 వేల మంది కార్యకర్తలు పాల్గొనేలా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ మీకు ఏర్పాటు చేసిన వాహనాలలో సభా స్థలికి 30 నిమిషాల ముందే చేరుకునేలాచూడాలని, ఇది ఎండాకాలం కాబట్టి ప్రతి వాహనంలో వాటర్ మరియు ఆహార పదార్థాలు (పులిహోర వంటి) ఏర్పాటు చేసుకోవాలని.. కార్యకర్త ఇంటి దగ్గర నుండి బయల్దేరి సభకు మళ్ళీ తిరిగి ఇంటికి చేరుకునే వరకు మనమే బాధ్యత తీసుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని కోరారు. ఏప్రిల్ 27వ తేదీన ఉదయమే ప్రతి వార్డులో జెండా ఆవిష్కరణ చేసి సభకు బయలుదేరాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్,వార్డు అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు,అనుబంధ సంఘ నాయకులు,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం చీవాట్లతో నష్ట నివారణ చర్యల్లో సర్కార్




హైదరాబాద్ : కంచ గచ్చిబౌలి భూముల వివాదం కోర్టులు, ప్రతిపక్షాలు చుట్టుముట్టడంతో ప్రభుత్వం ఓ అడుగు వెనక్కి వేసింది. వివాద పరిష్కారానికి మార్గం కనుక్కునేందుకు వ్యూహరచన చేస్తోంది. అందుకే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. మంత్రులతో ఏర్పాటు చేసిన కమిటీ ఆందోళనకారులతో చర్చలు జరపనుంది. రోజు రోజుకు మరింత వివాదాస్పదమవుతున్న 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూములపై కీలక నిర్ణయం తీసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కమిటీ ఏర్పాటు చేసింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆందోళ వ్యక్తం చేస్తున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు, ప్రజాసంఘాలతో సంప్రదింపులు జరపనున్నారు. ఈ వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఉదయం నుంచి గచ్చిబౌలి భూ వివాదంలో చాలా పరిణామాలు జరిగాయి. ఓవైపు ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడుతుంటే... మరో వైపు కోర్టులు వెంటాడాయి. హైకోర్టు, సుప్రీం కోర్టు రెండూ న్యాయస్థానాలు కూడా ప్రభుత్వం తీరు, అధికారుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఉదయం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. స్పాట్‌కు వెళ్లి ఏం జరుగుతుందో తెలుసుకొని మధ్యంతర నివేదిక ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. మధ్యాహ్నం 3.30కల్లా పూర్తి వివరాలు అందజేయాలని సూచించింది. ఈ నివేదిక అందిన వెంటనే విచారణ ప్రారంభించింది సుప్రీంకోర్టు. ఇందులో సీఎస్‌ను ప్రతివాదిగా చేర్చింది కోర్టు. అభ్యంతరాలు ఉన్నప్పుడు అత్యవసరంగా పనులు చేపట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీసింది. తమ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఈ ప్రశ్నలపై అఫిడవిట్ దాఖలు చేయాలని విచారణను 16కు వాయిదా వేసింది. ఇది చాలా సీరియస్ అంశంగా చెప్పిన సుప్రీంకోర్టు వచ్చే వాయిదా వరకు పనులు పూర్తిగా నిలిపివేయాలని స్పష్టం చేసింది.

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో కూడా విచారణ సాగింది. ఇప్పటికే పనులు నిలిపివేయాలని ఆదేశించిన కోర్టుదాన్ని పొడిగించింది. విచారణ ఏడుకు వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు కూడా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

**విద్యార్థుల సంబరాలు...** కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు, హైకోర్టులో వచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. నిరసన తెలియజేస్తున్న విద్యార్థులంతా సంబరాలు చేసుకున్నారు. న్యాయస్థానాల కామెంట్స్‌తోనైనా రేవంత్ రెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకోవాలని సూచించారు.సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై బీఆర్ఎస్ కూడా హర్షం వ్యక్తం చేసింది. రేవంత్ రెడ్డి దూకుడుకు కళ్లెం పడిందని కేటీఆర్, హరీష్‌రావు అభిప్రాయపడ్డారు. ఇది విద్యార్థుల విజయంగా అభివర్ణించారు. ఈ ఉద్యానికి మద్దతు ఇచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు

**ఏఐ అడవులపై సోషల్ మీడియాలో సెటైర్లు...** అది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూమి అని.. దానిని రియల్ ఎస్టేట్ సంస్థలకు అమ్మేస్తారా అని ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ ఆరోపిస్తుంటే.. లేదు లేదు ఆ భూములు చదును చేసి అభివృద్ధి చేసి.. 50 వేల కోట్ల ఆదాయం వచ్చేలాగా చేస్తామని అధికార కాంగ్రెస్ చెబుతోంది. ఇప్పటికే ఈ వివాదం న్యాయస్థానాల దాకా వెళ్ళింది. గౌరవ తెలంగాణ హైకోర్టు ఇప్పటికే ఈ వివాదంపై తీర్పును రిజర్వ్ చేసినట్టు వార్తలు వస్తున్నాయి. హైకోర్టు రిజిస్ట్రార్ ఆధ్వర్యంలో పడగొట్టిన చెట్లను పరిశీలించాలని.. తమకు నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఇక హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కంచ గచ్చిబౌలి ప్రాంతంలో భూమి చదును చేసే పనులు ఆగిపోయాయి. ఈ భూములకు సంబంధించి భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గురువారం తెలంగాణ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ 400 ఎకరాల భూములను ఎవరు కొనుగోలు చేసినా.. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని తిరిగి తీసుకుంటామని హెచ్చరించారు. ఇక ఇదే నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అనుకూల నెటిజన్లు సోషల్ మీడియాలో విచిత్రమైన ప్రచారానికి దిగారు.కంచ గచ్చిబౌలి భూముల విషయంలో నానా యాగీ చేస్తున్న భారత రాష్ట్ర సమితి నాయకులకు కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో కౌంటర్ ఇస్తున్నారు. హైటెక్ సిటీ ప్రాంతంలో డైనోసార్లు, ఏనుగులు, జింకలు, సింహాలు ఉన్నట్టు.. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో నాటిన మొక్కలు అవి అడవిగా మారినట్టు.. అందువల్లే హైటెక్ సిటీ ప్రాంతంలో అరుదైన జంతువులు జీవిస్తున్నట్టు.. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ఓ ఫోటోను రూపొందించారు. "కెసిఆర్ హయాంలో హైటెక్ సిటీలో అడవి ఏర్పడింది. ఆ అడవిలోనే జంతువులు మొత్తం జీవిస్తున్నాయి. 10 సంవత్సరాల కాలంలో విపరీతంగా మొక్కలు నాటారు కాబట్టి హైటెక్ సిటీ ప్రాంతం మొత్తం అడవిగా మారిపోయిందని" కాంగ్రెస్ నాయకులు సెటైర్లు వేస్తున్నారు. వాస్తవానికి సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు చాలా యాక్టివ్ గా ఉంటారు. కానీ ఇటీవల కాలంలో కాంగ్రెస్ నాయకులు కూడా బలం పెంచుకున్నారు. సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి నాయకులకు దీటుగా బదులిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నాయకులకు ఈ విధంగా కాంగ్రెస్ నాయకులు కౌంటర్ ఇస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు ఆకస్మాత్తుగా ఇలాంటి ఆర్టిఫిషియల్ యుద్ధానికి దిగడంతో ఒక్కసారిగా భారత రాష్ట్ర సమితి నాయకులు డిఫెన్స్ లో పడ్డారు. అయితే వారు తదుపరి అడుగులు ఎలా వేస్తారో తెలియదు కాని.. ప్రస్తుతానికైతే కాంగ్రెస్ నాయకులు రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇమేజ్ సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తోంది. కాంగ్రెస్ నాయకులు రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇమేజ్ లో కారు ఫోటోను కూడా జత చేయడం విశేషం.

# మల్ రెడ్డి రాజీనామా ఆఫర్



హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ లో మంత్రి వర్గ విస్తరణ హీట్ కనిపిస్తోంది. హైకమాండ్ నుంచి పేర్లు రాకపోవడంతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. ఉగాది రోజు అనుకున్నారు. కానీ జరగలేదు. ఆ రోజు సీఎం రేవంత్.. గవర్నర్ ను కలవడంతో మూడో తేదీన మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని అనుకున్నారు. మూడో తేదీ వచ్చినా కాంగ్రెస్ లో ఎలాంటి సందడి కనిపించడం లేదు. అయితే ఆశావహులు మాత్రం తమ ప్రయత్నాలు తాము చేస్తున్నారు. తాజాగా ఇబ్రహీపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే రాజీనామా చేస్తానని ప్రకటించారు.రెడ్డి సామాజికవర్గం అయినందున అవకాశం ఇవ్వలేకపోతే.. ఏ సామాజికవర్గానికి అవకాశం ఇస్తారో చెబితే ఆ సామాజికవర్గం నేతను తన నియోజకవర్గం ఇబ్రహీపట్నం నుంచి నిలబెట్టి గెలిపిస్తానని ప్రకటించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకి వచ్చే రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ కు వచ్చిన సీట్లలో ఇబ్రహీంపట్నం ఒకటి. గ్రేటర్ లో ఇంకెక్కడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేరు. ఈ సమీకరణాలతో తనకు అవకాశం వస్తుందని మల్ రెడ్డి అనుకుంటున్నారు. అయితే మొత్తం భర్తీ చేసే సీట్లలో రెడ్డి సామాజికవర్గానికి ఒకటే ఇస్తారని భావిస్తున్నారు. ఇది .. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన సుదర్శన్ రెడ్డికి ఇంకా.. ఒత్తిడి ఉంటే.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఇస్తారని భావిస్తున్నారు. ఇప్పటికి నల్లగొండ నుంచి ఇద్దరు రెడ్డి సామాజికవర్గ మంత్రులు ఉన్నారు. అందులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోదరుడు కూడా ఒకరు.ఒకే జిల్లాకు మూడు రెడ్డి సామాజికవర్గ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇస్తే .. అదీ కూడా సోదరులిద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తమ పరిస్థితి ఏమిటని ఇతర రెడ్డి సామాజికవర్గం ఎమ్మేల్యేలు అంటున్నారు. అందుకే రాజీనామా చేస్తానని మల్ రెడ్డి రంగారెడ్డి అంటున్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై 40,127ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 38 ఏండ్ల తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందారు. . కాంగ్రెస్ మద్దతుతో సీపీఎం అభ్యర్థి ఒక్కసారి గెలిచినప్పటికీ నేరుగా కాంగ్రెస్ నేతలు గెలుపొందలేదు. 1985లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ఏజీ కృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన వరుస ఎన్నికల్లో సీపీఎం, తెలుగుదేశం, టీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు.అసాధ్యం అనుకున్న చోట భారీ విజాయన్ని సాధించి పెట్టానని అందుకే తనకు మంత్రి దవి ఇవ్వాలని మల్ రెడ్డి కోరుతున్నారు. మల్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఇబ్రహీంపట్నం నుంచి పోటీచేసి ఓటమిపాలయ్యారు. 2014లో కాంగ్రెస్ టికెట్‌కోసం ప్రయత్నించినప్పటికీ ఆయనను మహేశ్వరం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిపారు. 2018లో కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నించగా.. టికెట్ రాకపోవటంతో 2018లో ఆయన బీఎస్పీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమిపాలయ్యారు. 2023లో విజయం ఆయన సొంతమైంది

**సురేఖ స్థానంలో విజయశాంతి**

తెలంగాణలో క్యాబినెట్ విస్తరణలో భాగంగా కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేబినెట్ విస్తరణపై ఇప్పటికే కసరత్తు చేస్తున్న హై కమాండ్.. సీఎం రేవంత్ రెడ్డి డిప్యుటీ సీఎం భట్టిలతో చర్చలు జరిగింది. సుదీర్ఘ చర్చల తరువాత కొత్తగా నలుగురు ఎమ్మెల్యేకు మంత్రి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, విజయశాంతి, సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు, వాకిటి శ్రీహరి పేర్లను హై కమాండ్ దాదాపు ఖరారు చేసింది. ఇందులో నలుగురు వ్యక్తులకు మంత్రి పదవి, ఇద్దరు వ్యక్తులకు డిప్యుటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.ఈ లిస్ట్‌లో రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి పేర్లు మంత్రులుగా దాదాపు ఖరారయ్యాయి. ఇక ఇప్పటికే ఉన్న మంత్రి వర్గం నుంచి ఇద్దరు మంత్రులకు ఉద్వాసక కల్పించే యోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ లిస్ట్‌లో మంత్రి కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు పేర్లు ప్రముఖంగా వినిస్తున్నాయి. వీళ్లిద్దరినీ మంత్రి పదవి నుంచి తొలగించి వీళ్ల స్థానంలో కొత్త మంత్రులను నియమించబోతున్నారని టాక్. ఉగాది పూర్తైన తరువాత వీళ్లలో ఎవరెవరికి ఏ మంత్రిత్వశాఖ ఇవ్వబోతున్నారు అనేది ఫైనల్ చేయబోతోంది కాంగ్రెస్.

# ఎర్రబంగారానికి మంచి రోజులు



ఖమ్మం : మిర్చి పంటకు సరియైన మద్దతు ధర లేక రైతులు నష్టాల పాలవుతున్నారు. సాగు సమయంలో చీడపీడలు, ప్రకృతి విపత్తుల నుంచి పంటలను కాపాడుకొని ఆశించిన దిగుబడులు సాధించినప్పటికీ పంట విక్రయించే సమయంలో ధర లేక దివాలు తీస్తున్నారు. అయితే, ఇన్నాళ్లు స్తబ్దతగా ఉన్న మిర్చీ ధరలు క్రమంగా పెరుగుతున్నాయి.ఇంటర్నేషనల్ మార్కెట్ లో కదలికల వల్ల మిర్చి యార్డులో ధరలు కొంతమేర పుంజుకుంటున్నాయి. మిర్చి రకాన్ని బట్టి క్వింటాల్ కు సగటున రూ.300 నుంచి రూ.500 వరకు ధరలు అదనంగా చెల్లించి వ్యాపారులు కొనుగోళ్లు జరుపుతున్నారు. దీంతో రైతులకు కాస్త ఊరట లభించినట్లవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్ మార్కెట్లతోపాటు ఏపీలోని గుంటూరు నుంచి విదేశాలకు మిర్చి ఎగుమతులు క్రమంగా ఊపందుకుంటున్నాయి. దీంతో మిర్చీకి డిమాండ్ కొనసాగోంది.మిర్చి ధరలు పెరగడానికి పలు కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైంది.. మన రైతులు పండించిన మిర్చి రకాలు చైనా, మలేషియా, థాయిలాండ్, వియాత్నాం, ఇండోనేషియా దేశాలకు ఎగుమతులు క్రమంగా పెరుగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. దీనికితోడు ఇటీవల వరకు ధరలు తక్కువగా ఉండటంతో దేశీయంగా కారంపొడి తయారీ కంపెనీలు మిర్చీ నిల్వలు పెంచుకుంటున్నాయి. దీంతో మిర్చికి డిమాండ్ ఉంటోంది. ఫలితంగా మార్కెట్లకు వచ్చిన సరుకు వచ్చినట్లే అమ్మకాలు జరుగుతున్నాయని, ఈ పరిణామాలు ఇన్నాళ్లు ధరలు లేక ఇబ్బంది పడుతున్న రైతులకు ఊరటనిచ్చే అంశమని వ్యాపారులు చెబుతున్నారు.ప్రస్తుతం తేజా రకం మిర్చి ఖమ్మం మార్కెట్ కు రోజువారీగా 19వేల నుంచి 20వేల క్వింటాళ్ల వరకు వస్తోంది. గత నెల వరకు క్వింటా రూ.11వేల నుంచి 12వేల వరకు పలికి ధరలు.. ప్రస్తుతం రూ.13వేల నుంచి రూ.13500 వరకు పలుకుతోంది. వరంగల్ మార్కెట్ కు రోజువారీగా తేజా రకం మిర్చి 6వేల క్వింటాళ్లకు పైగా వస్తుంది.

# రామానాయుడు స్టూడియో స్వాధీనం

విశాఖపట్టణం: విశాఖ రామానాయుడు స్టూడియో భూముల ను రియల్ ఎస్టేట్ కు ఉపయోగించడంపై ప్రభుత్వం సీరియస్ అయింది. విశాఖలోని రామానాయుడు స్టూడియోలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు వేసి విల్లాలు కట్టాలనుకున్న 15.17 ఎకరాలల భూమిని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో వైఎస్ హయాంలో 34.44 ఎకరాలను సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం రామానాయుడు స్టూడియోకు ఏపీ ప్రభుత్వం కేటాయించింది. అయితే అందులో అంతటా స్టూడియో నిర్మించలేదు. నిబంధనల ప్రకారం ఇతర అవసరాలకు ఆ భూమిని ఉపయోగించకూడదు. వినియోగిస్తే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు. అయితే రామానాయుడు స్టూడియో యాజమాన్యం అందులోని 15.17 ఎకరాలను రియల్ ఎస్టేట్ గా మార్చి నివాస ప్రాంతాలుగా వినియోగించుకునేందుకు 2023లో గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ నుంచి అనుమతి తీసుకున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధమని టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇచ్చిన ప్రయోజనం కోసం కాకుండా ఇతర పనులకు ఉపయోగిస్తే స్వాధీనం చేసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పింది. దీంతో రెవిన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా.. రామానాయుడు స్టూడియో యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని విశాఖ కలెక్టర్ ను ఆదేశించారు. వారు ఇచ్చే వివరణ తర్వాత భూములను వెనక్కి తీసుకుంటూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉది. ఆ భూమి మొత్తాన్ని వెనక్కి తీసుకోవడంతో పాటు మిగతా స్టూడియో నిర్మించిన భూమిపైనా నియంత్రణ ఉంచాలని భావించే అవకాశం ఉంది. సినీ అవసరాలకు తప్ప దేనికి ఉపయోగించినా ఆ భూమిని మళ్లీ వెనక్కి తీసుకుంటారు. మరో వైపు విశాఖ రుషికొండ ప్యాలెస్ ను ఏం చేయాలన్నదానిపై ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోవాలని అనుకుంటోంది. ఈ అంశంపై కేబినెట్ భేటీలోనూ చర్చ జరిగినట్లుగా తెలుస్తోంది. ఆ భవనం నిరుపయోగంగా ఉంటోందని నిర్వహణ ఖర్చులు పెరిగిపోతున్నాయని చెబుతున్నారు. దీంతో చంద్రబాబునాయుడు ఆ భవనాన్ని ఎలా ఉపయోగించుకోవాలన్నదానిపై పరిశీలన చేయాల్సి ఉందన్నారు. మంత్రులు అంతా.. రుషికొండ ప్యాలెస్ ను చూసి రావాలని చంద్రబాబు సలహా ఇచ్చారు. ఎలా ఉపయోగించుకుంటే బాగుంటుందో సలహాలివ్వాలని సూచించినట్లుగా తెలుస్తోంది. టూరిజం కాటేజ్ ఉండే ప్రాంతాన్ని కూలగొట్టి విలాసవంతమైన ప్యాలెస్ ను వైసీపీ ప్రభుత్వం నిర్మించింది. స్టార్ హోటల్ అని చెప్పినప్పటికీ అందులో గట్టిగా ఐదు బిల్డింగులో ఒక్కో దానిలో మూడు, నాలుగు బెడ్ రూములు మాత్రమే ఉన్నాయి. హోటల్ గదులు కట్టినట్లుగా కట్టలేదు. కనీసం కాటేజీలు కట్టినట్లుగా కట్టలేదు. జగన్ మోహన్ రెడ్డి తాను మళ్లీ అధికారంలోకి వస్తానని విశాఖ నుంచి పరిపాలించడానికి ప్రజాధనంతో ఆ నివాసాన్ని నిర్మించుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పర్యావరణ విధ్వంసం చేసినట్లుగా ఆరోపణలూ ఉన్నాయి. ఇప్పుడు ఆ భవనాన్ని ఎలా ఉపయోగించుకోవాలన్నది ప్రభుత్వానికి కూడా సవాల్ గా మారింది.

# వరంగల్ చిల్లీకి జియో గుర్తింపు

వరంగల్ : వరంగల్ చపాటా మిర్చికి జియోగ్రాఫికల్ ఐడెంటిటీ లభించింది. ఈ మేరకు భౌగోళిక గుర్తింపు సంస్థ (జియోగ్రాఫిక్ ఇండికేషన్స్ రిజిస్ట్రీ) సర్టిఫికెట్ ఇచ్చింది. దీంతో తెలంగాణ నుంచి 18వ ఉత్పత్తిగా చపాటా మిర్చి జీఐ ట్యాగ్ పొందినట్లయ్యింది. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట మిరప రైతు ఉత్పత్తిదారుల సంఘంతో పాటు మహబూబాబాద్ జిల్లా మల్యాలలోని జెన్నారెడ్డి వెంకటరెడ్డి హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త కె.భాస్కర్, శ్రీకొండా లక్ష్మన్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ సహకారంతో చపాట మిర్చికి భౌగోళిక గుర్తింపు లభించింది.2022లోనే చెన్నైలోని ఇండియన్ పేటెంట్ సంస్థకు దరఖాస్తు చేశారు. దీంతో దాదాపు మూడేళ్లకు టపాట మిర్చికి ఆ సంస్థ జీఐ ట్యాగ్ సర్టిఫికేట్ జారీ చేయగా.. ఇకపై ప్రపంచ వ్యాప్తంగా మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉంది.చపాట మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో మంచి గిరాకీ ఉంది. చపాట మిర్చి టమాట ఎరుపు రంగులో ఉండి, తక్కువ కారంతో ప్రత్యేక లక్షణాలు కలిగి ఉంటుంది. ఇందులో ఒలియోరెసిన్ ( మిరప నుంచి తీసే నూనే) కంటెంట్ 6.37 శాతం నుంచి 6.75 శాతం వరకు ఉండి ఘాటు తక్కువగా ఉంటుంది.ఈ ఆయిల్ ను ఇంటర్నేషనల్ ఫుడ్స్ తోపాటు ఖరీదైన స్వీట్లు, కాస్మోటిక్స్, వివిధ రకాల డ్రింక్స్, మెడిసిన్ తయారీలో దీనిని వినియోగిస్తున్నారు. దీంతోనే చైనా, యూకే, యూఎస్, జర్మనీతో పాటు ఇరత యూరోపియన్ కంట్రీల్లో మంచి డిమాండ్ ఉంది.ఈ చపాటా మిర్చి ఇదివరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నడికూడ మండలంలోనే ఎక్కువగా సాగయ్యేది. అక్కడి రైతులు సొంతంగా విత్తనాలు తయారు చేసి ఇతర ప్రాంతాల రైతులకు అందించడంతో ఉమ్మడి వరంగల్ తో పాటు కరీంనగర్ జిల్లాలోని వివిధ మండలాల్లో ఈ పంటను సాగు చేస్తున్నారు. వాతావరణం అనుకూలంగా ఉండటం, బహిరంగ మార్కెట్ లో డిమాండ్ కూడా బాగానే ఉండటంతో రైతులు చాలావరకు చపాటా వైపు మొగ్గు చూపుతున్నారు. కాగా వరంగల్ జిల్లా దుగ్గొండ మండలంలోని తిమ్మంపేట రైతు ఉత్పత్తిదారుల సంఘంతో ఈ చపాటా మిర్చికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కినట్లయ్యింది.వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని తిమ్మంపేట గ్రామంలో దాదాపు 300 మంది రైతులు తిమ్మంపేట మిరప రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఏర్పాటు చేసుకుని.. గ్రామంలో పండించిన మిర్చికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొచ్చారు. ఇప్పుడు జీఐ ట్యాగ్ తో చపాటా మిర్చికి మరింత డిమాండ్ పెరగనుంది. ఫలితంగా రైతులకు కూడా మరింత లబ్ధి చేకూరనుంది.ప్రస్తుతం హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో దాదాపు 20 వేల మంది రైతులు చపాటా మిర్చి 6,738 ఎకరాలకుపైగా సాగు చేస్తుండగా.. తిమ్మంపేట రైతుల కృషితో ఈ చపాటా మిర్చికి మంచి గుర్తింపు దక్కినట్లయ్యింది. దీంతో రైతులు నేరుగా వివిధ రాష్ట్రాలు, దేశాలకు పంట ఉత్పత్తిని ఎగుమతి చేసుకునే అవకాశం కలిగినట్లయ్యింది.బహిరంగ మార్కెట్ లో ప్రస్తుతం చపాటా మిర్చి ధర కిలో రూ.300 వరకు ఉంది. జీఐ ట్యాగ్ వల్ల కిలోకు రూ.450 నుంచి రూ.500 వరకు ధర లభించనుంది. అంతేగాకుండా రైతులు తమ సొంత లోగో, బ్రాండ్ ఏర్పాటు చేసుకుని ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేసే అవకాశం కలగడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# ఈ మూల మలుపు ప్రమాదాలకు పిలుపు

## ఏం ఆఫీస్ మూలమలుపు అంటేనే అందరికీ భయం - నాలుగు లైన్ల రోడ్ల పైన నిత్యం ప్రమాదాలే



గోదావరిఖని : జి ఎం కాలనీ మూలమలుపు నిత్యం ప్రమాదాలకు నిలయ మైంది. నాలుగు లైన్ల రాజీవ్ రహదారి అయినప్పటికీ ఎప్పుడు నిత్యం ఇక్కడ ప్రమాదాలు ఏర్పడతాయి. సంబంధిత అధికారులు నాలుగు లైన్ల రోడ్ల అయినప్పటికీ ఏలాంటి రక్షణ చర్యలు విస్మరించడంతో ఈ ప్రాంతం డేంజర్ జోన్ గా మారింది. గత కొద్ది రోజులుగా మూలమలుపు దగ్గర ప్రమాదాల జరుగుతు ఉండడంతో గోదావరిఖనిలో హాట్ టాపిక్ గా మారింది.

**ఈ మూల మలుపు అంటేనే భయం.**

గోదావరిఖని జిఎం కాలనీలోని మూల మలుపు పేరు వినగానే స్థానిక ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. గోదావరిఖని నుండి మంచిరాల వైపు మరియు మహారాష్ట్ర నిత్యం భారీ వాహనాలు బస్సు, లారీలు, ఆటోలు, బైకులు నిత్యం రోడ్డు రద్దీగా ఉండే ఈ ప్రాంతం. రాజీవ్ రహదారి అయిన ఫోర్ లైన్ల పై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు ఏలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు ఏర్పడుతున్నాయి. జిఎం కాలనీ మూల మలుపు వద్ద ఏ ప్పటికి ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ట్రాఫిక్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడ లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. ఈ జిఎం కాలనీ మూల మలుపు ఎంత ప్రమాదకరమైందంటే గతంలో ఒక వ్యక్తి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మొత్తం మాంసం ముద్దలు అయిన సంఘట గోదావరిఖనిలో కలకలం సృష్టించిన సంఘటనలు ఉన్నాయి. మహారాష్ట్ర మంచిర్యాల, నుండి వచ్చే భారీ వాహనాలు మూలమలుపు మీద బోల్తాపడే సంఘటనలు ఎన్నో ఉన్నాయి. జిఎం కాలనీ మూల మలుపు వద్ద ఎంతోమంది ప్రాణాల తో పాటు ఆస్తి నష్టం కూడా ఏర్పడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రమాద నివారణ రక్షణ చర్యలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**వేద న్యూస్, కమలాపూర్ :**



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం రాముల కుంటలో ఉపాధి హామీ కూలీలతో మత్స్య కారుల కోసం నూతనంగా నిర్మిస్తున్న చేపల చెరువును కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో ఉపాధి హామీ కూలీ పని చేసే వారంతా దినసరి కూలి 307 రూపాయలు సంపాదించే విధంగా దానికి తగ్గట్టుగా కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు. ఉపాధి హామీ సిబ్బంది ఇచ్చినటువంటి కొలతల ప్రకారం పనిచేసి తగిన వేతనం పొందాలని, అలాగే ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు గరిష్ట వేతనంగా 307 రూపాయలు నిర్దేశించిందని, దాని ప్రకారం ఉపాధి హామీ కూలీలు తగిన విధంగా కొలతల ప్రకారం పనిచేసి గరిష్ట వేతనం పొందాలని అన్నారు. ఉపాధి హామీ పనులు జరిగే అన్ని ప్రదేశాల్లో కూలీలకు మంచినీటి సౌకర్యము, నీడ సౌకర్యము ఏర్పాటు చేయాలని గతంలో ఎంపీడీవో సూచించిన విధంగానే ఉపాధి హామీ పనులు జరిగే చోట కూలీలకు మంచినీటి సౌకర్యం, నీడ సౌకర్యం ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శి శరత్ ను ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రత్యేకంగా అభినందించారు. ఈ విధంగానే కమలాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు జరిగే చోట తప్పనిసరిగా ఉపాధి హామీ కూలీలకు మంచినీటి సౌకర్యం, నీడ సౌకర్యం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తో పాటు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈఓ వినోద్‌కు ఉద్యోగుల సంఘం సన్మానం

**వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి :**

రాజన్న ఆలయంలో శ్రీ రామనవమి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా పూర్తి అయిన సందర్భంగా ఆలయ ఉద్యోగుల యూనియన్ తరుపున ఆలయ ఈఓ కె.వినోద్ కి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓలు జయకుమారి,శ్రవణ్ కుమార్, అశోక్,పర్యవేక్షకులు వరి నరసయ్య, శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ లు పురాణం వంశీ బొడుసు మహేష్ ,లత దేవి,మమత లతో పాటుగా ప్రధాన అర్చకులు మామిడిపల్లి రాములు,చంద్రగిరి శరత్ గోపన్నగారి రఘు గౌతమ్ ,కూరగాయల శ్రీనివాస్ మరియు సుశీల్ పెంట శ్రీనివాస్ పాల్గొన్నారు.



## శ్రీరాముని జీవితమే మానవాళికి ఆదర్శం

**వేద న్యూస్, వరంగల్ జిల్లా :**

శ్రీరామనవమిని పురస్కరించుకొని హిందూ సేవ సమితి ఆధ్వర్యంలో ఓరుగల్లు నగరంలో నిర్వహించిన హిందూ విజయ యాత్ర కాజీపేట కడిపికొండ బ్రిడ్జి వద్ద ప్రారంభమై దుర్గేశ్వరాలయంలో పూర్తయ్యింది. హిందు సేవ సమితి అధ్యక్షులు నాగపురి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ శ్రీరాముని జీవితమే మానవాళికి ఆదర్శం, శ్రీరాముని మందిరమే స్వాభిమాన సంకేతం అన్నారు. ఇలాంటి శోభాయాత్రల వల్ల హిందువులలో చైతన్యం ఐక్యతను ఇందు శక్తిని భక్తిని చాటడానికి ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ చరణానంద స్వామి జి,డాక్టర్ తరుణ్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, భూపాల్, రానా యాదవ్, నవీన్, రవి, సాగర్,వెంకట్, నిఖిల్, వెంకట్రావు,గోగికర్ క్రాంతి పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక లారీ పట్టివేత

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



మిర్యాలగూడ నియోజకవర్గం లోని అద్దంకి నార్కెట్ పల్లి రహదారిపై సోమవారం ఉదయం అక్రమ ఇసుక లారీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కిష్టాపురం గ్రామ సమీపంలోని అధిక ఇసుక లోడుతో వెళ్తూ పెట్రోలింగ్ సిబ్బందిని చూసి అతివేగంగా వెళ్లింది. లారీని ఆపి లారీ డ్రైవర్ తో మాట్లాడి అతని వివరాలు మరియు ఇసుకకు సంబంధించిన పత్రాలు పోలీసులు అడగడం జరిగింది. అతని వద్ద ఇసుకలోడుకు సంబంధించిన ఎటువంటి పేపర్లు లేవు అని తెలపడంతో సరైన పత్రాలు లేని కారణంగా ఇసుకలోడు లారీని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేయనైనది అని మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.



## గిరిజన బిడ్డ ఇంట్లో ప్రభుత్వ విప్ భోజనం

**వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి :**

రాష్ట్రంలోని ప్రతి నిరుపేదలు సన్నబియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామం జేసేవలాల్ తండాలో గిరిజన బిడ్డ ఇస్లావత్ మధుకర్ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యులను తండా వాసులను ప్రభుత్వ విప్ అడిగి తెలుసుకున్నారు. తండా పరిధిలో అనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందించిన మంచి నీరు ఇప్పటికి తాగుతున్నమని తెలిపారు. తామంతా ఎప్పటికి కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు.

## గడ్డి వాము దగ్ధం

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**



వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని గడ్డివాము దగ్ధమైంది. వివరాల్లోకి వెళితే ఆమనగల్లు గ్రామానికి చెందిన బయ్య సైదులు అనే రైతు పశువుల మేత కోసం దాదాపు లక్ష రూపాయలు విలువ చేసే గడ్డివాము నిల్వ ఉంచాడు. ప్రమాదవశాత్తు గడ్డికి మంటలు చెలరేగడంతో పూర్తిగా దగ్ధమైంది. కుటుంబ సభ్యులు,స్థానికుల సమాచారం మేరకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్యాంక్ సహాయంతో మంటలను అదుపు చేసినప్పటికీ ఫలితం లభించలేదు. అప్పటికే గడ్డివాము 90 శాతం అగ్నికి కాలి బూడిద అయిపోయింది. ఈ సందర్భంగా రైతు భయ్యా సైదులు మాట్లాడుతూ ఒక రైతు వద్ద 8 ఎకరాల గడ్డిని కొన్నానని తెలిపారు. మూగజీవాల కోసం గత ఏడాది కూడా రైతు వద్ద కొనుగోలు చేసి గడ్డివాము పెట్టానన్నారు. ప్రభుత్వం వెంటనే ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# అందమైన పెయింటింగ్‌లా ప్రేమపాట

- యూట్యూబ్‌లో 'లంబాడి వాడల్లా' ట్రెండింగ్
- భాష, భావానికి ప్రయారిటీనిస్తూ దర్శకుడు వినీత్ రూపకల్పన
- ప్రేక్షకుల మెప్పు పొందుతున్న 'లల్లాయి లాలిజో' పాట

**100000++ VIEWS IN 6 HOURS**




**వేద న్యూస్, వరంగల్ :**

ప్రైవేటు సాంగ్స్ అంటే ద్వంద్వార్థాలు, అశ్లీలతకు దాదాపుగా కేరాఫ్ అన్నట్టుగా.. సంగీతానికి అంతగా ప్రాధాన్యత లేకుండా కేవలం బీట్ సాంగ్‌కు సిగ్నేచర్ స్టెప్‌లు, డీజే మోతలు ఉండేలా మారుతున్న సందర్భం ఇది.. యూట్యూబ్‌లో ఈ మేరకు రోజుకో పాట రిలీజవుతున్న తరుణంలో.. భాష, భావానికి ప్రయారిటీ ఇస్తూ.. అందమైన పెయింటింగ్‌లా చక్కటి ప్రేమపాటను అందించారు యువ దర్శకుడు వినీత్ నమిండ్ల. 'లంబాడి వాడల్లా నువ్వునేను కలవంగ తొలిప్రేమే మొదలయ్యేనే' అంటూ సాగే ఈ పాట.. దృశ్యమాలికగా.. మధురాతి మధురంగా రూపొందించిన తీరు చూస్తే ఆనందంతో ప్రేక్షకులు మంత్రముగ్ధులై సంతోషపడాల్సిందే. ఎలాంటి అశ్లీలతకు తావు లేకుండా పాటను చిత్రీకరిస్తూ.. భావాన్ని తెరపైన కళ్లకు కట్టినట్టు చూపుతూ.. ప్రేమను, కుటుంబ బాంధవ్యంగా మలిచిన తీరును చూస్తే.. దర్శకుడిగా వినీత్ భవిష్యత్ స్పష్టంగా అవగతమవుతుంది. బుల్లితెరపైనే కాకుండా వెండితెరపైన కూడా యువకుడికి సత్తా చాటే టాలెంట్ ఉందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

### గ్రామీణ పదాలతో.. దృశ్య వీక్షణం

సుమారు 5 నిమిషాలు(4.47) సాగే ఈ పాటలో గ్రామీణ దృశ్యాలను చిత్రీకరిస్తూ.. ప్రేమికులుగా ఉన్న యువకుడు, యువతి మధ్య అలతి పదాలు వాడుతూ.. ఒకరిని మరొకరు ఏ విధంగా స్వచ్ఛంగా ఆరాధించగలరో చెప్పడం సాహసమే. అతి తక్కువ సమయంలోనే వీరిరువురి మధ్య ప్రేమను చిగురింపజేయడంతో పాటు వైరుధ్యాన్ని ఆవిష్కరిస్తూ.. చివరకు సంతోషంగా ప్రేమను కుటుంబ బాంధవ్యంగా మారుస్తూ 'శుభం' కార్డు పలకడం దర్శకుడిగా వినీత్ ప్రతిభకు అద్దం పడుతుంది.

సాంగ్ లిరిసిస్ట్, కాన్సెప్ట్, డైరెక్షన్ క్రెడిట్ తీసుకున్న వినీత్ బహుముఖ ప్రజ్ఞకు ఈ పాట ఉదాహరణనే చెప్పొచ్చు. గీత రచయితగా ఆయన ఎంచుకున్న శైలి కూడా ఎంతో చక్కగా ఉంది. 'నెమలమ్మ నాట్యాలు.. హంస నడకల్లో చూస్తున్నట్టుగా.. 'పిల్ల' గాలులు.. 'ఆమె' వైపు తీసుకెళుతూ.. 'దారంతా' ఆమె రూపు గీసుకొచ్చి.. పొలమారిన సందర్భంలో తలపుల్లో ఉన్నపుడు 'అతడే' ఎదురైనట్టుగా.. ఓ వైపున పాటను.. కథలోకి పరిగెట్టిస్తూ.. దృశ్యాన్ని సైతం అత్యద్భుతంగా ఆవిష్కరించడం నిజంగా మెచ్చుకోదగిన విషయం. చివరగా కన్నవారి దీవెనలు నిండుగా ఉంటేనే.. ఆకాశ తారలు అక్షింతలవుతాయని, కనులు ఆనందంలో తడిసిపోతాయని.. బతుకంతా రెండు ప్రాణాలు ఒక్కటై 'ఒక్కటే' ప్రాణంగా సాగిపోతాయని సంకేతాత్మకంగా, సందేశాత్మకంగా పాటలో వివరించారు. ఇక ఈ పాటలో హీరో, హీరోయిన్లుగా కే.గిరిధర్ యమున తారక్‌ల నటన సహజత్వానికి దగ్గరగా ఉండటం విశేషం. పాటకు ప్రాణంగా గాత్రాన్ని అరువిచ్చిన బి.సుమన్, శ్రీనిధితో పాటు మ్యూజిక్ అందించిన మార్క్ ప్రశాంత్ 'మార్క్' సుస్పష్టంగా కనబడుతోంది. డీవోపీ పనితీరు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అత్యద్భుంగా దృశ్యాలు.. ప్రేక్షకుడితో మాట్లాడుతున్నట్టుగా కే.మోజేశ్ చిత్రీకరించారు. ఈ సాంగ్‌ను ఎల్.కృష్ణ ప్రొడ్యూస్ చేశారు.

# దళారులు చెప్పిందే ధర..!

- మామిడి రైతులకు భరోసా కల్పించాలి
- ప్రజావాణిలో రైతు ఐక్యవేదిక వినతి

**వేద న్యూస్, జగిత్యాల బ్యూరో :**

జగిత్యాల మామిడి నాణ్యతలో జాతీయ మార్కెట్‌లో పేరు ప్రఖ్యాతలు గాంచిన మామిడి కాయను బహిరంగ వేలం వేసి కొనుగోలు చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు రైతులు ఐక్యవేదిక నాయకులు వినతి పత్రం అందజేశారు. మామిడి రైతులకు దళారుల సమస్య తప్పించి బహిరంగ వేలం ద్వారా కొనుగోలు చేయాలని రైతు ఐక్యత రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి కోరారు.సందర్భంగా రైతు ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ స్థానిక వ్యాపారులతో పాటు ఆయా నగరాల నుంచి ఇక్కడికి మామిడి కొనుగోలు కోసం నెలరోజుల ముందే దళారులు మొదలు పెడుతారనీ పేర్కొన్నారు. ముంబై,ఢిల్లీ ఫ్రూట్ మార్కెట్ వ్యాపారులు దళారులను రంగంలోకి దించి చౌకగా మామిడి రకాలను కొనుగోలు చేస్తున్నా రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని ఐక్య వేదిక నాయకులు వాపోయారు.

### దళారుల దందా

ప్రత్యేక బాక్సుల్లో ప్యాకింగ్ చేసి లారీలు, కంటైనర్లలో ఎగుమతులు చేస్తున్నారు. గతేడాది ఈ దళారులు రైతులతో మాట్లాడుకొని నేరుగా తోటలకు వెళ్లి కాయలను కూలీలతో కోయించి జగిత్యాల మామిడి మార్కెట్ సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న అడ్డాలకు తరలించి అక్కడ బాక్సుల్లో ప్యాకింగ్ చేసి ఎగుమతి చేస్తున్నారు. ఈసారి మామిడి దిగుబడి గణనీయంగా పడిపోయింది. వాతావరణంలో సంభవించిన మార్పుల కారణంగా పూత దశలోనే రాలిపోయింది. దీంతో కేవలం 50 శాతం మాత్రమే మామిడి దిగుబడి రావడంతో ఈసారి కూడా రైతుకు నిరాశే మిగులుతుంది. దానికి తోడు దళారుల మాయ జాలంతో రైతులు తీవ్రంగా నష్టం చవిచూడాల్సి వస్తుంది. కాయ పరిమాణం తగ్గిందంటూ సాకులు చెప్పి ఫ్రూట్ మార్కెట్ ధర కంటే తక్కువగా చెల్లించి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. అడ్డాల్లో ముంబయి, ఢిల్లీ రాష్ట్రాల నుంచే కూలీలుగా ఇక్కడికి రప్పించుకుంటున్నారు. మామిడి కాయల సైజ్‌లను బట్టి ఏ, బీ గ్రేడ్ చొప్పున ప్లాస్టిక్ బాక్సుల్లో కాయకు కాయ తగిలి దెబ్బతిన్నకుండా మధ్యలో న్యూస్ పేపర్ పెట్టి వరుస క్రమంగా నిల్వచేస్తున్నారు. ఈ సారి దిగుబడి పడిపోవడంతో ఉద్యానశాఖ అధికారులు



దిగుబడిని అంచనా వేయలేకపోతున్నారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం పండ్ల తోటల సాగుకు రాయితీలు అధికంగా ఇస్తుండడంతో ప్రతి ఏడాది మామిడి సాగు విస్తీర్ణం పెరిగింది. మామిడిలో మేలైన హైబ్రీడ్ రకాలను ఎంచుకొని మొక్కలను పేరుమోసిన నర్సరీల నుంచి తెచ్చి నాటుతున్నారు. దీంతో జగిత్యాల ప్రాంతంలో ఎటు చూసినా పచ్చగా మామిడితోటలు కనిపిస్తాయి. కానీ నేటి దళారుల మాయజాలంతో మామిడి రైతు తీరు అగామ్య గోచరంగా తయారైంది.. ఇప్పటికే అనేక చోట్ల మామిడి రైతులు మామిడి తోటలలో యాజమాన్యం పెట్టుబడితో. దిగుబడులు రాక నష్టాలను భరించలేక చెట్లను తొలగిస్తున్నారు. రాబోయే కాలంలో మామిడి మార్కెట్ కు పేరు గాంచిన జగిత్యాల ప్రాంతంలో మామిడి తోటలు కనుమరుగయ్యే పరిస్థితి లేకపోలేదు. ప్రభుత్వం నష్ట నివారణ చర్యలకు రంగంలోకి దిగి దళారుల చేతిలో ఉన్న మామిడి కొనుగోలును బహిరంగ వేలం ద్వారా కొనుగోలు చేయాలని రైతు ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక నాయకులు ఏలేటి స్వామి రెడ్డి,బందేల మల్లన్న, కొట్టాల మోహన్ రెడ్డి,వేముల విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి :**



రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని సూర్యాపేట తహసీల్దారు శ్యామ్ సుందర్ రెడ్డి అన్నారు.సోమవారం సూర్యాపేట రూరల్ మండలం గాంధినగర్ లో పిఎసిఎస్ పిల్లలమర్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సూర్యాపేట తహసీల్దారు శ్యామ్ సుందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడానికి సూర్యాపేట మండలంలో 37 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏడు కేంద్రాలు, ఐకెపి ఆధ్వర్యంలో 23 కేంద్రాలు, మెప్మా ఆధ్వర్యంలో ఏడు కేంద్రాలు మొత్తం 37 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన తరువాత 48 గంటలలో రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే రవాణా చేసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వేసవికాలం కాబట్టి తేమశాతం తక్కువగానే వుంటుందని, ఒక వేళ అకాల వర్షాలు వచ్చినప్పటికి ప్రతి గింజ ధాన్యం కొనుగోలు చేయాలని రైసు మిల్లర్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. రెవెన్యూ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సందీప్,ఎఈవొ స్వాతి, పిఎసిఎస్ సిబ్బంది వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు, నవకాంత్, వీరయ్య , రైతులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కంతి మోహన్ రెడ్డి

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**



మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా తోగిటి రాజశేఖర్‌లు ఎన్నికైనట్లు అధికారులు మగ్గిడి వెంకట నర్సయ్య, సోమ భూమేశ్వర్, వడ్డేపల్లి శ్రీనివాసన్, కోటగిరి వెంకటస్వామి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2025-26 సంవత్సరానికి గాను బార్ కౌన్సిల్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఎన్నికలు నిర్వహించమని అన్నారు. మొత్తం 137 మంది న్యాయవాదులకు గాను 135 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, జాయింట్ కార్యదర్శి గా గజెల్లి రామ్ దాస్, కోశాధికారీగా పడిగేలా శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి గా బిగుల్లా శంకర్, లైబ్రరీ కార్యదర్శిగా పులి నర్సయ్య లు ఎన్నికయ్యారని అన్నారు. మహిళా ప్రతినిధిగా ఆకుల మానస, కల్చరల్ కార్యదర్శిగా మెడి చెల్మలా సుమలత, సీనియర్ ఈసి మెంబర్లు గా శేఖర్, సత్య నారాయణ, నర్సాగౌడ్, జూనియర్ ఈసి మెంబర్లుగా గంగాధర్, గోపి, వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని చెప్పారు. ఎన్నికైన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించి, అనంతరం వారికీ ఎన్నికైనట్లు సర్టిఫికెట్లు ప్రధానం చేసారు.

## శరవేగంగా శ్రీతిరుపతమ్మ దేవాలయం నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక పూజలు నిర్వహించి స్లాబ్ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ తిరుపతమ్మ దేవాలయం నిర్మాణం శరవేగంగా పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే దేవాలయ స్లాబ్ పనులను ప్రారంభించామని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ "సేవాతత్పరుడు "లక్ష్మీ వెంకటేశ్వర్లు అని కొనియాడారు.కాసులు అందరికీ ఉంటాయి... కానీ సేవ చేసే దృక్పథం ఎందరిలో కొందరికే లభిస్తుందని తెలిపారు. సామాన్య కుటుంబానికి చెందిన ఆయన ఉన్నత స్థానానికి ఎదిగి బడుగు బలహీన వర్గాలకు ఆమనగల్ శ్రీ రామలింగేశ్వర దేవాలయం మాజీ చైర్మన్ లక్ష్మీ వెంకటేష్ ఆపద్బాంధవుడవుతున్నారన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఎందరోకో నిరుపేదలకు బియ్యం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారని గుర్తు చేశారు.గ్రామంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తన సహాయాన్ని అందించి ప్రజల మన్ననలను పొందుతున్నారు. అంతకుముందు శ్రీ రామలింగేశ్వర మాజీ చైర్మన్ దంపతులు గ్రామ ప్రజలను శాలువాలతో సన్మానించారు. కాంగ్రెస్ మండల నాయకులు పిల్లల సందీప్ నాయుడు, చలి కొలిమిలా బిక్షమాచారి, పెరుమాండ్ల నగేష్, వల్లంపట్ల పోశయ్య, పత్తిపాటి వినయ్, చింతకాయల సైదులు, నిమ్మనగోటి మంగయ్య, బంటు ఎల్లయ్య, బచ్చు వెంకన్న, రామకోటి, పేర్ల శంకర్, నరేష్, నాగయ్య పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరపోయవద్దు

**వేద న్యూస్, సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**



రైతులు రోడ్లపై ధాన్యము ఆరపోయడం వలన వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని జిల్లా ఎస్పీ నర్సింహ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాహనదారులు రోడ్డు మార్గంలో ప్రయాణించేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. రైతులు ఎవరు కూడా రోడ్లపై ధాన్యాన్ని పోయావద్దని సూచించారు. ప్రతి ఒక్క రైతు సహకరించాలని తెలిపారు. గత సంవత్సరం యువకుడు ద్విచక్ర వాహనంపై రాత్రి సమయంలో చివ్వెంల నుండి వట్టిఖమ్మంపాహడ్ వైపు వెళుతుండగా రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యం గమనించక ప్రమాదానికి గురై ఒకరు మరణించారని గుర్తు చేశారు. మరొక ఘటన తుంగతుర్తి పరిధిలో వెలుగుపల్లి స్టేజి వద్ద ఆరబోసిన ధాన్యం కప్పను గమనించక రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారుడు ప్రమాదానికి గురై ఒకరు మరణించారని గుర్తు చేశారు. సూర్యాపేట రూరల్ పరిధి బాలెంల వద్ద కూడా ఇలాంటి ప్రమాదానికి గురై వ్యక్తి చనిపోయారని అన్నారు. కొన్ని ప్రమాదాల్లో వ్యక్తులు గాయాల పాలయ్యారని పేర్కొన్నారు. ధాన్యం అరబోయడం వల్ల ప్రమాదాలు జరిగి ఎవ్వరూ ప్రాణాలు కోల్పోవద్దని కోరారు.కావున రైతులు గమనించి రోడ్లపై ధాన్యం. ఆరబోయవద్దని విజ్ఞప్తి చేశారు. పోలీసు సూచనలు పాటిస్తూ సహకరించాలని అన్నారు. పోలీసు అధికారులు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి, రైతులకు అవగాహన కల్పించాలని సంబంధించిన అధికారులకు ఆదేశించారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073